నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
5 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

మునగాల,ఆగస్టు4 (నినాదం న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదవారం నాడు కోదాడ నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల తాహసిల్దార్ ఆంజనేయులు అధ్యక్షతన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మునగాల మండలానికి చెందిన 52 మందికి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండదండగా ఉంటుందని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల పేదింటి కుటుంబాలకు కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా ఉంటూ పేదలకు సంక్షేమ పథకాలను అందజేయడంలో ముందంజలో ఉన్నారని సంక్షేమ పథకాల విషయంలో గ్రామాలలో బ్రోకర్లకు తావు లేకుండా నేరుగా పేదలకు సంక్షేమ పథకాలను అందజేసేలా కృషి చేస్తానని అన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల సందర్భంలో కొంతమంది బ్రోకర్లు డబ్బులు తీసుకొని పేదలను అనేక ఇబ్బందులకు గురిచేసినటువంటి పరిస్థితి ఉందని మండిపడ్డారు.అలాగా ఎవరికైనా జరిగి ఉంటే నేరుగా నన్ను సంప్రదించండని డబ్బులు తీసుకున్న వారి దగ్గర నుండి చెవ్వు పిండి వసూలు చేపిస్తానని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందజేస్తుందని ఆయన తెలిపారు.ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసినటువంటి చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆమె అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేయించే బాధ్యత అని అన్నారు.

నిరుపేదలను గుర్తించి వారికే ముందు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.రేషన్ కార్డు లేని నిరుపేదలకు త్వరలోనే రేషన్ కార్డు పంపిణీ చేస్తామని ప్రతి సంక్షేమ పథకం నేరుగా పేద ప్రజలకు దరిచేరేలా చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలు ఎవరు ఆధైర్య పడద్దని అర్హులైన పేదలందరకి సంక్షేమ పథకాలను అందించే బాధ్యత నాదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాది,ముబారక్ చెక్కులు తీసుకున్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు,కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి వేగంగా సిఎంఆర్ఎఫ్

జాప్యం లేకుండా చర్యలు చేపడతాం

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో 201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి

పాలేరు ఆగష్టు 4 (నినాదం న్యూస్)
కూసుమంచి/నేలకొండపల్లి:లి పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా డబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నేలకొకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

విపక్షానిది అవివేకం..
కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు

కబ్జాదారులను బొక్కలో వేయండి

- రైతుల భూములను ఆక్రమించుకునే వారిని వదలొద్దు

ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకొండి

గంజాయి విక్రయాలపైనా ఉక్కు పాదం మోపండి

సీపీ సునీల్ దత్‌కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు

పాలేరు ఆగష్టు 4(నినాదం న్యూస్)
రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని వారు ఎంతటి వారైనా చట్ట రీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాలు వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల

న్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీన్ని అంతమొందించేం దుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ ఠాణాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఖచ్చితంగా అమలవ్వాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

సైక్లింగ్ క్రీడాభివృద్ధికి ఉపయోగపడాలి

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :
విజయ్ కాంత్ సేవలు సైకిల్ క్రీడాభివృద్ధికి మరింత ఉపయోగపడాలని జిల్లా సైక్లింగ్ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నిజామబాద్ జిల్లా సైక్లింగ్ సంఘము ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇటీవల నిజామబాద్ జిల్లా కార్యదర్శి భూలోకం విజయకాంతరావు తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు కార్యవర్గం ఘనంగా సన్మానించారు. అనంతరం సెప్టెంబర్ మాసం 2024లో జరగనున్న ఖేలో ఇండియా సౌత్ జోన్ మహిళలల సైక్లింగ్ పోటీలు నిజామాబాద్ జిల్లాలో జరగనున్నాయన్నారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు చెందిన మహిళలు ,బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల నిర్వహణ సంబంధించి సమావేశంలో సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంగం జిల్లా అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుబేదార్ రాజకుమార్ , పి నర్సింగ్ రావ్ సంయుక్త కార్యదర్శి రాకేష్ కుమార్, ఏ నరేష్ కుమార్, సభ్యులు దుర్గ మల్లేష్, శరత్ కుమార్ గౌడ్ ,శ్రీధర్ రావు , చంద్ర శేఖర్ , గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు శుభాకాంక్షలు

అల్వాల్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)
స్నేహితుల దినోత్సవం సందర్భంగా టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీజేఎస్ నాయకులు ప్రధాన కార్యదర్శి ఏరుకుల దయాకర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, నాయకులు లింగోల దయాకర్ గౌడ్ తేగుళ్ల ఆనంద్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మల్లాపూర్, ఆగస్టు 04 (నినాదం న్యూస్)
స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు ఎస్ఎస్సి 2006-07 సంవత్సరం కు చెందిన చిన్ననాటి మిత్రుడు పాత దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన మారంపల్లి శ్రీనివాస్ 2013 వ సంవత్సరంలో మరణించాడు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా మారంపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులు అర్పించి వృద్ధాప్యంలో ఉన్న అతని తల్లిదండ్రులకు 30 వేల రూపాయలు ఎస్ఎస్సి 2006-07 స్నేహితుల అందరి సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాటిపెల్లి రాజేందర్, బద్దం హరీష్, పనస స్వామి, పెండం జగదీష్, బండి రాజు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

పాలేరు ఆగస్టు 4 (నినాదం న్యూస్)
నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పాండవ చెలక కాలనిలో పది లక్షల రూపాయల సిసి రోడ్లను రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూలతో చెన్నారం ప్రజలు భారీ ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నన్ను ఎంతో కష్టపడి గెలిపించారు. నేను మీ కోసమే పని చేస్తాను. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని త్వరలో లబ్ధిదారులందరికీ ఇండ్లు రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాగంటి నారాయణ, చింత నిప్పు సైదులు, బట్టపొతుల కిరణ్ కుమార్, మానుకొండ లక్ష్మణ్ రావు, ఎస్కే మస్తాన్, మానుకొండ శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, సుల్తాన్ వీరబాబు, నెల్లూరు భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి ఎంపీటీసీ బొందయ్య ఎంపీడీవో ఎర్రయ్య, ఫారేస్టు ఎస్ ఎఫ్ ఓ దానియేలు బిటి ఆఫిసర్ నరసింహారావు మాజీ సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హెూమం

అల్వాల్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)

మచ్చ బొల్లారం డివిజన్ బొల్లారం లోకుట్టియ టెంపుల్‌లో చండీ హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా అమ్మవారికి హెూమం నిర్వహిస్తున్నట్లు రిత్విక్కులు శశిధర్ శర్మ తెలిపారు. ప్రజల క్షేమమే ముఖ్యమని లోక కళ్యాణం అమ్మవారి ఆశీస్సులు ఉండాలని హెూమము నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జితేంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అమ్మవారు కోరుకున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, లోకనాథం, ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కేజీ రాజు, మోహన్ రావు, హరిబాబు ,రాజకుమార్, ఉదయ్ కుమార్, భీమ్రావు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమావేశం

భీమదేవరపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్)

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వ ర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య అధ్యక్షతన హనుమకొండ ,వరంగల్ జిల్లాల సంఘం సభ్యులతో హనుమకొండలో గల పబ్లిక్ గార్డెన్‌లో అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. ఇందులో హనుమకొండ జిల్లా నడికూడ మండల గిర్దావర్ లావుడ్య హేమ నాయక్‌ని సంఘంలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షునిగా గట్టికొప్పుల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం ఉన్న నాలిక ఆనంద్ కుమార్ తన ఆరోగ్యం సహకరించ నందున తన పదవికి న్యాయం చేయలేనని తెలిపినందున వారి స్థానం లోమార్త కృష్ణస్వామిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమాదేవరపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ భూక్య నర్సింహ నాయక్ రాష్ట్ర కోశాధికారి మహ్మద్ సలీంపాషా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, కోశాధికారి పులుసారి దామోదర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటుక ఐలయ్య వర్ధన్నపేట సీనియర్ సహకులు రమేష్, హనుకొండ జిల్లా సివల్ సప్లై సీనియర్ సహకులు ఎం.సదానందం, దామెర జూనియర్ సహాయకులు మురళి, అయినవోలు మండల జూనియర్ సహాయకులు ఉద్యోగులు బి.రమేష్, జి.సాంబరాజు, పి.రమేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇక నుంచి వేగంగా సీఎంఆర్ఎఫ్

(మొదటిపేజీ తరువాయి..)

బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెండ్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఇందిరమ్మ కాలనీ 'ఎఫ్ త్రీ' కాలనీవాసులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ "ఎఫ్ 3" నివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చారు. వారి అభిమానాన్ని చాటి వారి సమస్యలను చెప్పుకొని కె ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కొలను శ్రీనివాసరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీరు నన్ను నమ్ముకున్నారు మీకు నేను ఎప్పుడూ వెన్నంటే నిలిచి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మీకు ఏకష్టం వచ్చినా మీ తోబుట్టుగా అండగా నిలుస్తానన్నారు. జె.బాలయ్య, జె.కృష్ణ, ఏ.శంకర్, బి.ఆశీర్వాద్, ఎన్.విట్టల్,కే.గోపాల్,కే.శ్రీనివాస్, బి.దుర్గయ్య, రామకృష్ణ, దుర్గారావు, సాయిలు, రాజు, శ్రీరామ్, మల్లయ్య, నరేష్, సురేష్, పవన్, ఆనంద్ కుమార్, యాదయ్య, భాగన్న లు కాంగ్రెస్ కండువాలను కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి, బి. యాదయ్య, జంపన శ్రీనివాస్

రాజు (మీసాల రాజు), మౌళి, బి. సురేష్, బాలయ్య,నివర్తి, సిద్ధప్ప, కొండాపూర్ బాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలో కార్మికులదే కీలక పాత్ర

-జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్
- సిఐటియు ఆధ్వర్యంలో భావన మన కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు
చేవెళ్ల ఆగస్టు 04(నినాదం న్యూస్):
భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకుని, లేబర్ కార్డులు పొందాలని సూచించారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ అధికారులు ఉచిత మెడికల్ క్యాంప్ ను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు నిర్మాణరంగంలో కీలకపాత్ర వహిస్తూ మొయినాబాద్ ప్రాంతంలో కొన్ని వేల మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు భవనిర్మాణ కార్మికులు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకొని లేబర్ కార్డులు పొందాలని అన్నారు ఈ లేబర్ కార్డుల వల్ల ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు 16 రకాల వైద్య పరీక్షలు చేశారు భవనిర్మాణ కార్మికులు ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే యూనియన్ కు తెలియజేయాలని మొయినాబాద్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు కార్మిక సంక్షేమ భవన్లో గుర్తింపు పొందిందని కాబట్టి కార్మికులం దరూ సిఐటియులో చేరి లేబర్ కార్డు పొందాలని పిలుపునిచ్చారు. ఈ

కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మొయినాబాద్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ నాగిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ సద్గుణ చారి యూనియన్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి అశోక్ ఉపాధ్యక్షులు సాయిబాబు మల్లయ్య అశోక్ రమేష్ ఏం రమేష్ ఎం సాయిలు బి రవీందర్ బి నరసింహ ఎర్ర మల్లేష్ ఏం దయాకర్ ఏం రవి తదితరులు పాల్గొన్నారు.

రేపటినుండి కొత్తకొండ ఆలయంలో నక్షత్ర దీక్షలు

- నేటి నుండి శ్రావణ మాస పూజలు
భీమదేవరపల్లి ఆగస్టు 04(నినాదం న్యూస్):
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో నేటి నుండి శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు తెలిపారు. ఆలయంలో శ్రావణ మాస పూజలు నేటి నుండి ప్రారంభమై వచ్చేనెల 2 వ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. ఆలయంలో ప్రతియేడు శ్రావణమాసంలో ప్రత్యేకంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వర్చన, కుంకుమార్చన, శాశ్వత కళ్యాణం, నిత్య గోత్రనామార్చన, శాశ్వత శ్రావణమాస పూజలు, అభిషేకాలు నిర్వహించను న్నారు. ఆలయంలో రేపటి నుండి వీరభద్ర నక్షత్ర దీక్షలు ప్రారంభం కానున్నాయి. వీరభద్ర స్వామి దీక్షాధారణ 27 రోజులు చేపడతారు. ఈ నక్షత్ర దీక్ష ద్వారా సర్వరోగ నివారణ, ఆయుష్షు,

శత్రు విమోచనం, పుత్ర లాభం, ధన, కనక ఆయురారోగ్యాలు కలుగునని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వీరభద్ర స్వామి నక్షత్ర దీక్షను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వీకరించనున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

భీమదేవరపల్లి ఆగస్టు 04(నినాదం న్యూస్):
స్నేహితుల దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొత్తకొండ సిలోయం పబ్లిక్ స్కూల్ లో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 2005-06 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదువుకొని, 18 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. సోషల్ మీడియా వేదికగా,ఆ బాల్య స్నేహితులు ఒకటయ్యారు. ఒకరినొకరు పలకరించుకొని, చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తాము కలిసి చదువుకున్న తరగతి గదులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులు, ఆడుకున్న ఆట స్థలాన్ని తనవి తీరా చూసుకొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి అనుభవాలను స్నేహితులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు అచ్చ అశోక్, కొండపర్తి వెంకటేశ్వర్లు, తిరుపతి, చారి, నర్సయ్య, కాదశి అశోక్, మొగిలి, నరేష్ పీఈటి రాజయ్య పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.